Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 21 ] AMARAVATI, MONDAY, 19th SEPTEMBER, 2022.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 19th September, 2022.

## L. A. Bill No. 21 of 2022

## A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH RIGHTS IN LAND AND PATTADAR PASSBOOKS ACT, 1971.

Be it enacted by the Legislature of the state of Andhra Pradesh in the Seventy - Third year of the republic of India as follows

1. (1) This Act may be called the Andhra Pradesh Rights in land and Pattadar Passbooks (Amendment) Act, 2022. *Short title and commencement.*

(2) It shall be deemed to have come into force on and from the 1st January, 2022.

2. In the Andhra Pradesh Rights In Land And Pattadar Passbooks Act, 1971, (hereinafter referred to as Principal Act) in section 2,- *Amendment of section 2. Act No. 26 of 1971.*

(i) Clauses (1), (1-a), (1-b), (1-c), (1-d) and (1-e) shall be omitted.

(ii) In clause (1-f), after the words and expressions "the Indian Evidence Act, 1872 (Central Act 1 of 1872) and", the words and expressions "shall include an electronically signed copy of an electronic record as specified in" shall be inserted.

(iii) After clause (2-aa), the following clause shall be inserted, namely,-

"(2-ab) "District Revenue Officer" means an officer of Revenue Department whose Office is located in the Office of the Collector of the District.".

(iv) The existing clause (4-a) shall be renumbered as clause (4-b), before the clause (4-b), as so renumbered, the following clause shall be inserted, namely,-

"(4-a) 'Land Parcel' means any land including agricultural, non-agricultural, Gramakantam /Gramanatham/Abadi/ Village site or any other name in local parlance having an assigned numeric code for which the location and boundaries are marked.".

(v) After clause (10-a), the following shall be inserted, namely,-

"(10-b) the term 'Registering Officer' under this Act shall mean to be the Registrar and Sub-Registrars as provided under Section (6) of the Registration Act, 1908.

(10-c) 'Resurvey Land Register' means the field Register prepared and published after resurvey is completed in a village as per the provisions of AP Survey and Boundaries Act, 1923.

(10-d) 'Service Centre' means any officer or facility where applications for different services of the government are received and processed and includes village/Ward Secretariat, Meeseva centres online websites etc.".

(vi) After clause (11), the following shall be inserted, namely,-

"(11-a) 'Unique Identification Number' means the unique identification number assigned to any land parcel, as contained in the Record of Rights, in such manner as may be prescribed;

(vii) After clause (12-a), the following new clauses shall be added, namely,-

"(12-b) Village Secretariat means village or ward secretariat as notified by the government.

(13) "Web Land" means the electronically maintained database of all lands in the State.".

Substitution of Section 4

3. In the Principal Act, for section 4, the following shall be substituted, namely,-

Acquisition of rights to be intimated.

"4. Any person acquiring by succession, survivorship, inheritance, partition, Government patta, decree of a Court or otherwise any right as owner, pattadar, mortgagee, occupant or tenant of a land and any person acquiring any right as occupant of a land by any other method shall, intimate in writing, his acquisition of such right either through online or in person addressed to the Tahsildar within 60 days from the date of such acquisition, in the manner hereinafter provided:

Provided that such intimation of acquisition of right addressed to the Tahsildar shall be submitted either online or in person at any service centre as notified for the purposes of this Act.

Provided further that the issuance of acknowledgement of the receipt of such intimation shall be in such form, format and manner as prescribed under the rules.

Provided also that where the person acquiring the right is a minor or otherwise disqualified, his guardian or other persons having charge of his property shall intimate the fact of such acquisition to the Tahasiidar.".

4. In the Principal Act, for section 5, the following shall be substituted, namely,-: Substitution of Section 4

"5. (1) On receipt of intimation of the fact of acquisition of any right referred to in Section 4, otherwise than by a registered document, the Tahsildar shall determine as to whether, and if so in what manner, the record of rights may be amended in consequence thereof and shall carryout the amendment in the record of rights in accordance with such determination. Amendment and updating of Record of Right

(2) In the event of the Tahsildar determining that the amendment in consequence of the acquisition of right referred to in sub-section (1) above, is liable to be refused, then the Tahsildar shall transmit all the documents to the Revenue Divisional Officer with the recommendations.

(2a) The Revenue Divisional Officer, on receipt of such recommendations, shall pass an order as under, after affording an opportunity of hearing to the interested persons,

(i) Confirming the recommendations of the Tahasiidar

(ii) Disagreeing with the recommendations of the Tahsildar.

(iii) On the receipt of communication of disagreement under 5(2a)(ii), the Tahsildar shall carry out the amendment of ROR, as provided for under Section 5(1).

Provided that the procedure for initiation and conclusion of action by the Tahasiidar and RDO shall be such as may be prescribed under the Rules.

(3) In cases of acquisition of right under section 4(1) by a registered document in accordance with the provisions under the Registration Act, 1908, the R.O.R shall stand amended to reflect the said transaction.

(4) Any person aggrieved by any order passed under Sub Sections (1), 2(a) and the amendment of ROR under sub section (3) above may prefer an appeal

before the District Revenue Officer within a period of 30 days from the date of receipt of such order or amendment of RoR. The Appellate Authority shall dispose the appeal preferably not later than 6 months from the date of filing of such appeal.

(5) In all cases of amendment of Record of Rights in resurveyed villages, unless the acquisition of right is for the entire extent of the land parcel, it shall be mandatory to carry out sub division of the Land parcel in the manner prescribed.

(6) The District Collector, suo motu or otherwise, shall be competent to initiate proceedings under criminal law in case any application for amendment of R.O.R under this Act is made fraudulently, or on the basis of multiple registrations by the same executant of the same land parcel.".

Omission of Sections 6-E and 6-F.

**5.** In the principal Act, sections 6-E and 6-F shall be omitted.

insertion of Section 7A.

**6.** In the principal Act, after Section 7, the following new section shall be inserted, namely,-

Annual Inspection and copies of the Record of Rights

"7A . Every year, subject to such rules as may be made in this behalf, copies of the Resurvey Land Register shall be published in the Village Secretariat.".

## STATEMENT OF OBJECTS AND REASONS

Proposed text of the amendments envisaged to the existing provisions of the Record of Rights Act to enable the completion of the survey of the lands and also to provide for access friendly process of securing the Revenue records.

It has come to the notice of the Government that the process of Amendment to record of rights has been causing hard ship to public.

The hardship is particularly in the area of sub dividing the land in cases where part of the land is sold by the owner.

Further, it has also come to the notice of the Government that the requests for amended to record of rights are being arbitrary rejected often on trivial reasons.

The rejection percentage has been alarmingly high that sought government intervention to amend rules that would facilitate ease of the process. All these aspects have been addressed in this amendment.

The process of applying for mutation has been made easy through all Meeseva centres Village Secretariats and online web site application. The mutation process has been made easy by making the sub registrars as the Mutation effecting officers.

On registration of any land the electronically maintained records are automatically updated on real time basis.

It has been proposed in the present amendment for annual inspection of Record of Rights by the public that would improve transparency and instill public confidence as they would be able to verify Government maintained records every records.

It has also come to the notice that the general public are also planning fraud by selling the same land twice resulting in the later purchaser put to hardship and also it is causing problem to the Tahsildars if mutation is carried out of such requests.

Therefore, penalty clause has been inserted for the first time on the errand who sell the same property twice.

The Resurvey has started from July -2021 and same was completed in 51 pilot villages. Then the ROR process has started and the changes now brought into the Act, should be extended to the Resurveyed villages also. Hence it is proposed to implement the amended Act, from 01.01.2022.

Accordingly, it has been decided to amend the Andhra Pradesh Rights in Land and Pattadar Pass books Act, 1971 suitably.

Therefore, the Bill seeks to give effect to the above measure.

**DHARMANA PRASADA RAO,**
MINISTER FOR REVENUE,
REGISTRATION & STAMPS,
GOVERNMENT OF ANDHRA PRADESH.

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clauses 2, 3 and 4 of the Bill authorize the Government to issue notification in respect of the matters specified therein and generally to carry out the purposes of the Act.

As such, the notification issued, which is intended to cover matters mostly of procedural in nature is to be laid on the table of both Houses of the State Legislature and will be subject to any modifications made by the Legislature.

The above provision of the Bill regarding delegated legislation are thus of normal type and mainly intended to cover matters of procedure.

**DHARMANA PRASADA RAO,**
MINISTER FOR REVENUE,
REGISTRATION & STAMPS,
GOVERNMENT OF ANDHRA PRADESH.

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh Rights in land and Pattadar Passbooks (Amendment) Bill, 2022, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**DHARMANA PRASADA RAO,**
MINISTER FOR REVENUE,
REGISTRATION & STAMPS,
GOVERNMENT OF ANDHRA PRADESH.

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature.

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు
# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

**ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో**
**2022, సెప్టెంబరు నెల, 19వ తేదీన ప్రవేశపెట్టబడినది.**

## 2022 లోని 21వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ భూమి హక్కుల మరియు పట్టాదారు పాసుబుక్కుల చట్టము, 1971ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బై మూడవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ భూమి హక్కుల మరియు పట్టాదారు పాసుబుక్కుల (సవరణ) చట్టము, 2022 అని పేర్కొనవచ్చును. *సంగ్రహనామము మరియు ప్రారంభము.*

(2) ఇది 2022 జనవరి 1వ తేదీన మరియు అట్టి తేదీ నుండి అమలులోనికి వచ్చినట్లుగా భావించవలెను.

2. ఆంధ్రప్రదేశ్ భూమి హక్కుల మరియు పట్టాదారు పాసుబుక్కుల చట్టము, 1971 (ఇందు ఇకమీదట ప్రధాన చట్టమని పేర్కొనబడు)లోని 2వ పరిచ్ఛేదములో,- *2వ పరిచ్ఛేదమునకు సవరణ. 1971లోని 26వ చట్టము.*

(i) ఖండములు (1), (1-ఎ), (1-బి), (1-సి), (1-డి) మరియు (1-ఇ)లను వదిలివేయవలెను.

(ii) ఖండము (1-ఎఫ్)లో "భారతీయ సాక్ష్య చట్టము, 1872 (1872లోని 1వ కేంద్ర చట్టము) మరియు" అను పదములు మరియు పదబంధముల తరువాత "నిర్దిష్టపరచినట్లుగా ఎలక్ట్రానికల్‌గా సంతకము చేసిన ఒక ఎలక్ట్రానిక్ రికార్డు నకలు చేరియుండవలెను" అను పదములు మరియు పదబంధములను చొప్పించవలెను.

(iii) ఖండము (2-ఎఎ) తరువాత ఈ క్రింది ఖండమును చొప్పించవలెను, అదేదనగా,-

"(2-ఎబి) "జిల్లా రెవెన్యూ అధికారి" అనగా జిల్లా కలెక్టరు కార్యాలయములో కార్యాలయము ఉన్నట్టి రెవెన్యూ శాఖ అధికారి అని అర్థము.".

(iv) ప్రస్తుతమున్న ఖండము (4-ఎ)ను తిరిగి (4-బి)గా అంకె వేయవలెను. ఆ విధముగా తిరిగి అంకె వేయబడిన ఖండము (4-బి)సకు ముందు ఈ క్రింది ఖండమును చొప్పించవలెను, అదేదనగా,-

"(4-ఎ) 'భూ పార్సెలు' అనగా ఉన్న చోటు మరియు సరిహద్దులు గుర్తించబడి సంఖ్యా కోడ్‌ను కలిగి ఉన్న వ్యవసాయ, వ్యవసాయేతర, గ్రామ కంఠం/గ్రామనాథం/అబాడీ/గ్రామ స్థలం లేదా స్థానిక వాడుక భాషలో ఏదేని ఇతర పేరుతో ఉన్నట్టి వాటితో సహా ఏదేని భూమి అని అర్థము.".

(v) ఖండము (10-ఎ) తరువాత ఈ క్రింది దానిని చొప్పించవలెను, అదేదనగా,

"(10-బి) ఈ చట్టము క్రింద "రిజిస్టరింగు అధికారి" అనగా రిజిస్ట్రేషను చట్టము, 1908లోని 6వ పరిచ్ఛేదము క్రింద నిబంధించినట్లుగా రిజిస్ట్రారు మరియు సబ్-రిజిస్ట్రారు అని అర్థము.

(10-సి) 'రీసర్వే భూమి రిజిస్టరు' అనగా ఆంధ్రప్రదేశ్ సర్వే మరియు సరిహద్దుల చట్టము, 1923లోని నిబంధనల ప్రకారము ఒక గ్రామములో రీసర్వే పూర్తిచేయబడిన తరువాత తయారు చేయబడి మరియు ప్రచురించబడిన క్షేత్ర రిజిస్టరు అని అర్థము.

(10-డి) 'సేవా కేంద్రము' అనగా వివిధ ప్రభుత్వ సేవల కొరకు దరఖాస్తులను స్వీకరించి మరియు ప్రాసెస్‌చేయు ఎవరేని అధికారి లేదా సదుపాయం అని అర్థము. ఇందులో గ్రామ/వార్డు సచివాలయము, మీసేవా కేంద్రములు, ఆన్‌లైన్ వెబ్‌సైట్లు మొదలగునవి చేరియుండును.".

(vi) ఖండము (11) తరువాత ఈ క్రింది దానిని చొప్పించవలెను, అదేదనగా,-

"(11-ఎ) 'విశిష్ట గుర్తింపు సంఖ్య' అనగా విహితపరచబడునట్టి రీతిలో హక్కుల రికార్డులో ఉన్నట్లుగా ఏదేని భూ పార్సెలుకు కేటాయించినట్టి విశిష్ట గుర్తింపు సంఖ్య అని అర్థము;".

(vii) ఖండము (12-ఎ) తరువాత ఈ క్రింది క్రొత్త ఖండములను చేర్చవలెను, అవేవనగా,

"(12-బి) గ్రామ సచివాలయము అనగా ప్రభుత్వముచే అధిసూచించబడినట్లుగా గ్రామము లేక వార్డు సచివాలయము అని అర్థము.

(13) "వెబ్ భూమి" అనగా ఎలక్ట్రానికల్‌గా నిర్వహించిన రాష్ట్రములోని అన్ని భూముల డేటాబేస్ అని అర్థము.".

4వ పరిచ్ఛేదమును ఉంచుట.

3. ప్రధాన చట్టములోని 4వ పరిచ్ఛేదమునకు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

హక్కులను పొందుట గురించి తెలియజేయుట.

"4. భూ యజమాని, పట్టాదారు, తనఖాదారు, అనుభవదారు లేదా కౌలుదారుగా ఉత్తరాధికారము, మిగిలిన వారసత్వపు హక్కు వారసత్వం, విభజన, ప్రభుత్వ పట్టా, న్యాయస్థాన డిక్రీ లేదా ఇతర విధముగా ఏదేని హక్కును పొందుతున్న ఎవరేని వ్యక్తి మరియు ఏదేని ఇతర మార్గము ద్వారా భూ అనుభవదారుగా ఏదేని హక్కును పొందుతున్న ఎవరేని వ్యక్తి, ఇందు ఇకమీదట నిబంధించిన రీతిలో అట్టి హక్కు పొందిన తేదీ నుండి 60 దినముల లోపుగా పొందిన అట్టి అతని హక్కు గురించి ఆన్‌లైన్ ద్వారా గాని లేక వ్యక్తిగతముగాగాని, వ్రాతపూర్వకముగా తహశీల్దారుకు తెలియజేయవలెను:

అయితే, హక్కు పొందుట గురించి తహశీల్దారుకు తెలియజేసిన అట్టి సమాచారమును ఈ చట్టములోని ప్రయోజనముల కొరకు అధిసూచించినట్లుగా ఏదేని సేవా కేంద్రములో ఆన్‌లైను ద్వారా గాని లేదా వ్యక్తిగతముగా గాని దాఖలు చేయవలెను.

అంతేకాకుండా, అట్టి సమాచారము అందినట్లుగా జారీచేయు తిరుగు రసీదు, నియమముల క్రింద విహితపరచిన అట్టి నమూనా, నిర్దిష్ట రూపం మరియు రీతిలో ఉండవలెను.

అంతేకాకుండా ఇంకనూ, హక్కును పొందుతున్న వ్యక్తి మైనరు లేదా ఇతర విధముగా అనర్హుడైనపుడు అతని ఆస్తికి చార్జీని కలిగియున్న అతని గార్డియను లేదా ఇతర వ్యక్తులు, అట్లు హక్కు పొందిన విషయాన్ని తహశీల్దారుకు తెలియజేయవలెను.".

4. ప్రధాన చట్టములోని 5వ పరిచ్ఛేదమునకు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,– 5వ పరిచ్ఛేదమును ఉంచుట.

హక్కుల రికార్డును సవరణ చేయుట మరియు తాజా పరచుట.

"5. (1) 4వ పరిచ్ఛేదములో నిర్దేశించిన ఏదేని హక్కు పొందిన విషయ సమాచారము రిజిస్టరు చేయబడిన పత్రము ద్వారా కాకుండా ఇతర విధముగా అందిన మీదట తహశీల్దారు, తత్ ఫలితముగా హక్కుల రికార్డును సవరణ చేయవచ్చునా అన్న విషయాన్ని నిర్ధారించవలెను అట్లు చేయవచ్చినచో, ఎట్టి రీతిన చేయవచ్చునో నిర్ధారించవలెను మరియు అట్టి నిర్ధారణ ననుసరించి హక్కుల రికార్డులో సవరణ చేయవలెను.

(2) పై ఉప-పరిచ్ఛేదము (1)లో నిర్ధేశించిన హక్కును పొందిన ఫలితంగా చేసిన సవరణ తిరస్కరించదగినదని తహశీల్దారు నిర్ధారించిన పక్షంలో అపుడు తహశీల్దారు సిఫారసులతో అట్టి అన్ని పత్రములను రెవెన్యూ డివిజనలు అధికారికి పంపించవలెను.

(2ఎ) అట్టి సిఫారసులు అందిన మీదట రెవెన్యూ డివిజనలు అధికారి, ఆసక్తిగల వ్యక్తులు విన్నవించుకొనుటకు వారికి ఒక అవకాశమును ఇచ్చిన తరువాత ఈ క్రింది విధముగా ఉత్తరువును జారీచేయవలెను,

(i) తహశీల్దారు సిఫారసులను ఖాయపరుస్తూ,

(ii) తహశీల్దారు సిఫారసులను అంగీకరించకుండా.

(iii) 5(2ఎ)(ii) క్రింద అసంగీకార సమాచారము అందిన మీదట తహశీల్దారు, 5(1) పరిచ్ఛేదము క్రింద నిబంధించినట్లుగా ఆర్ఓఆర్ సవరణను అమలు జరుపవలెను.

అయితే, సమాచార ప్రక్రియ మరియు తహశీల్దారు, మరియు ఆర్డిఓచే తీసుకొనబడు ముగింపు చర్య, నియమముల క్రింద విహితపరచబడునట్లుగా ఉండవలెను.

(3) రిజిస్ట్రేషను చట్టము, 1908 క్రింద నిబంధనల ననుసరించి రిజిస్టరు చేయబడిన పత్రము ద్వారా 4(1) పరిచ్ఛేదము క్రింద హక్కును పొందిన సందర్భములలో సదరు వ్యవహారమును తెలియజేయుటకై ఆర్ఓఆర్ సవరించబడుతుంది.

(4) ఉప-పరిచ్ఛేదము (1), 2(ఎ) క్రింద జారీచేసిన ఏదేని ఉత్తరువు మరియు పై ఉప-పరిచ్ఛేదము (3) క్రింద ఆర్ఓఆర్ సవరణ ద్వారా వ్యధితుడైన ఎవరేని వ్యక్తి అట్టి ఉత్తరువు లేదా ఆర్ఓఆర్ సవరణ అందిన తేదీ నుండి 30 దినముల కాలావధి లోపుగా జిల్లా రెవెన్యూ అధికారికి అపీలు చేసుకొనవచ్చును. అపిలేటు ప్రాధికారి అట్టి అపీలు దాఖలు తేదీ నుండి ప్రధానముగా 6 మాసములు మించకుండా సదరు అపీలును పరిష్కరించవలెను.

(5) రీసర్వే చేయబడిన గ్రామాలలో హక్కుల రికార్డు సవరణ జరిగిన అన్ని కేసులలో, భూ పార్సెలు విస్తీర్ణం అంతటికీ హక్కు పొందిననే తప్ప, విహితపరచిన రీతిలో భూ పార్సెలును ఉప విభజన చేయుట తప్పనిసరి అవుతుంది.

(6) అదే భూ పార్సెలుకు చెందిన అదే దస్తావేజుకర్తచే మోసపూరితంగా లేదా బహుళ రిజిస్ట్రేషనుల ప్రాతిపదికగా ఈ చట్టము క్రింద ఆర్ఓఆర్ సవరణ కొరకు ఏదేని దరఖాస్తు చేసినచో, నేర న్యాయశాస్త్రము క్రింద తనంతట తానుగా లేక ఇతర విధముగా ప్రొసీడింగులను ప్రారంభించుటకై జిల్లా కలెక్టరు అర్హత కలిగియుందురు.".

6-ఈ మరియు 6-ఎఫ్ పరిచ్ఛేదములను వదిలి వేయుట.

5. ప్రధాన చట్టములోని 6-ఈ మరియు 6-ఎఫ్ పరిచ్ఛేదములను వదిలివేయవలెను.

7ఏ పరిచ్ఛేదమును చొప్పించుట.

6. ప్రధాన చట్టములోని 7వ పరిచ్ఛేదము తరువాత ఈ క్రింది క్రొత్త పరిచ్ఛేదమును చొప్పించవలెను, అదేదనగా,-

వార్షిక తనిఖీ మరియు హక్కుల రికార్డు నకళ్ళు.

"7ఏ. ప్రతి సంవత్సరము, ఇందుకోసం చేయబడునట్టి నియమములకు లోబడి రీసర్వే భూ రిజిస్టరు నకళ్ళను గ్రామ సచివాలయములో ప్రకటించవలెను.".

## ఉద్దేశాలు - కారణాలు

భూముల సర్వేను పూర్తిచేయుటకు వీలు కల్పించడానికి మరియు రెవెన్యూ రికార్డులను పొందుటకై అనుకూలమైన ప్రక్రియను సుగమం చేయుటకు కూడా వీలు కల్పించడానికిగాను హక్కుల రికార్డు చట్టములోని ప్రస్తుత నిబంధనలకు ప్రతిపాదిత సవరణల పాఠాన్ని ఉద్దేశించడం జరిగింది.

హక్కుల రికార్డుకు సవరణ ప్రక్రియ ప్రజలకు కష్టాలను కలుగజేస్తున్నట్లుగా ప్రభుత్వ దృష్టికి వచ్చింది.

ముఖ్యంగా యజమాని భూమిలో కొంత భాగాన్ని విక్రయించిన సందర్భాలలో సదరు భూమిని ఉప-విభాగం చేయు ప్రాంతములో అట్టి ఇబ్బంది ఏర్పడుతుంది.

అంతేకాకుండా, హక్కుల రికార్డు సవరణ కొరకు చేయు అభ్యర్థనలు స్వల్ప కారణాలతో ఇష్టానుసారంగా తిరస్కరించబడుతున్నట్లుగా కూడా ప్రభుత్వ దృష్టికి వచ్చింది.

అట్టి తిరస్కరణ శాతం ఆందోళనకర స్థాయికి చేరి సదరు ప్రక్రియను సులభతరం చేయుటకై నియమాలను సవరించుటకు ప్రభుత్వ జోక్యాన్ని కోరడమైనది. ఈ సవరణలో ఈ అంశాలన్నింటినీ పరిష్కరించడం జరిగింది.

అన్ని మీసేవా కేంద్రాలు, గ్రామ సచివాలయములు మరియు ఆన్‌లైన్ వెబ్‌సైటు అప్లికేషను ద్వారా మ్యుటేషనును వర్తింపచేయు ప్రక్రియను సులభతరం చేయడమయింది. సబ్-రిజిస్ట్రార్లను మ్యుటేషను అమలు అధికారులుగా చేయుట ద్వారా మ్యుటేషను ప్రక్రియను సులభతరం చేయుట జరిగింది.

ఏదేని భూమి రిజిస్ట్రేషను తరువాత, ఎలక్ట్రానికల్‌గా నిర్వహించిన రికార్డులను నిజ సమయ ప్రాతిపదికపై స్వతస్సిద్ధంగా తాజాపరచడమవుతుంది.

హక్కుల రికార్డును వార్షికంగా ప్రజలచే తనిఖీ చేయించుట కొరకు ప్రస్తుత సవరణను ప్రతిపాదించుట జరిగింది. అందువలన పారదర్శకత మెరుగవుతుంది మరియు ప్రభుత్వం నిర్వహించే ప్రతియొక రికార్డును సరిచూచుటకు ప్రజలకు వీలు కలిగినందున వారిలో విశ్వాసం నెలకొంటుంది.

అదే భూమిని రెండుసార్లు విక్రయించుట ద్వారా మోసం చేయుటకు సాధారణ ప్రజానీకం యుక్తి పన్నుతున్నట్లుగా కూడా ప్రభుత్వ దృష్టికి వచ్చింది. దీని ఫలితంగా రెండవ కొనుగోలుదారు కష్టానికి గురికాగలడు మరియు అట్టి విన్నపముల వలన మ్యుటేషనును అమలుచేసినచో తహశీల్దారులకు కూడా అది సమస్యను కలిగిస్తుంది.

అందుచేత, అదే ఆస్తిని రెండుసార్లు విక్రయించే పనిపై మొదటిసారిగా పెనాల్టీ ఖండమును చొప్పించుట జరిగింది.

2021, జూలై నుండి రీసర్వేను మొదలుపెట్టడం జరిగింది మరియు 51 పైలట్ గ్రామాలలో అది పూర్తయింది. ఆర్ఓఆర్ ప్రక్రియ అప్పుడు మొదలయింది మరియు చట్టములో ఇప్పుడు తీసుకొచ్చిన మార్పులను రీసర్వే చేసిన గ్రామాలకు కూడా విస్తరింపచేయాలి. అందుచేత, 01-01-2022 నుండి సవరణ చేయబడిన చట్టమును అమలుపరచుటకు ప్రతిపాదించుట జరిగింది.

ఆ ప్రకారముగా, ఆంధ్రప్రదేశ్ భూమి హక్కుల మరియు పట్టాదారు పాసుబుక్కుల చట్టము, 1971ను తగిన విధముగా సవరించుటకు నిర్ణయించడమైనది.

అందుచేత, ఈ బిల్లు పై చర్యను అమలుచేయుటకు ఉద్దేశిస్తున్నది.

ధర్మాన ప్రసాద రావు
రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు మరియు
స్టాంపుల శాఖ మంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండములు 2, 3 మరియు 4లో నిర్దిష్టపరచబడిన విషయాలకు సంబంధించి అధిసూచన జారీచేయుటకు మరియు సాధారణముగా చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమునిస్తున్నది.

ఆ విధంగా జారీచేయబడినట్టి అధిసూచన చాలావరకు ప్రక్రియాపరమైన విషయాలకు ఉద్దేశించినవే. వాటిని రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనముల సమక్షమున ఉంచవలెను మరియు అవి శాసనమండలి చేయు ఏవేని మార్పులకులోనై ఉండును.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన బిల్లులోని పై నిబంధనలు సాధారణమైనవి మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశించబడినవి.

ధర్మాన ప్రసాద రావు
రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు మరియు
స్టాంపుల శాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ భూమి హక్కుల మరియు పట్టాదారు పాసుబుక్కుల (సవరణ) బిల్లు, 2022ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

ధర్మాన ప్రసాద రావు
రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు మరియు
స్టాంపుల శాఖ మంత్రి.

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి.

Printed by the Commissioner of Printing, at A. P. Legislative Assembly Printing Press, Amaravati